www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
05-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 104
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 6

## సమస్య పరిష్కారానికి చురుకైన చర్యలు

- సీసీ రోడ్డుపై ఎత్తైన మ్యాన్‌హోల్ తొలగింపు
- వాహనదారులకు తొలగిన ఇబ్బందులు

సిరి ఎఫెక్ట్



3

# అక్రమంగా నీటి దందా!





- భూగర్భ జలాలపై ముప్పు
- రాత్రింబవళ్లు సాగుతున్న సరఫరా
- పరిశ్రమలకు సైతం పంపిణీ
- అధికారుల మౌనంపై విమర్శలు

తెల్లాపూర్‌లో ట్యాంకర్ల ద్వారా విచ్చలవిడిగా తరలింపు



4

అక్రమ నీటి దందా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ తెల్లాపూర్ ప్రాంతంలో వేల లీటర్ల ట్యాంకులలో నీటిని నింపి లారీల ద్వారా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో నివాసాలలో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న బస్తీలలో చిన్న చిన్న ట్యాంకర్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నీటి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో స్థానికులు వీరు నిర్వహిస్తున్న దందాపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగేవారు..చర్యలు తీసుకునేవారు లేకపోవడంతో అక్రమ వ్యాపారుల నీటి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.

\- రామచంద్రపురం, (సిరి న్యూస్)

## ముమ్మాటికీ గూండా సీఎం చేయించిన దాడే

- కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ
- పోలీసు యంత్రాంగం ప్రైవేట్ సైన్యంలా మారింది
- మేం తలుచుకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం
- లక్షలాది సైన్యం మాకుంది.. బీఆర్ఎస్ అణచివేతలకు అదరదు
- కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి..
- మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్ ఫైర్

5






## అమ్మో.. వెంకటాపూర్ రైల్వే గేట్!

- ఆమడ దూరంలో అభివృద్ధి
- నిత్యం 40కి పైగా రైళ్ల రాకపోకలు
- గంటకు రెండు చొప్పున రైళ్ల రాకపోకలు
- రైలు వచ్చిన ప్రతిసారి 15 నిమిషాల పాటు గేటు పడడం
- గజ్వేల్ టు సంగారెడ్డి 161 హైవే రోడ్డుకు అడ్డంగా రైల్వే గేట్
- నరకప్రాయంగా మారిన ప్రయాణం

2

తూప్రాన్, ఏప్రిల్ 4(సిరిన్యూస్): అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తూప్రాన్ పట్టణ అభివృద్ధి నెలకొంది. వందేళ్ళకు పూర్వం నిర్మించిన రైల్వేలైన్‌కు ఏర్పాటు చేసిన రైల్వే గేటును పునరుద్ధరించి ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వేడుకుంటున్నా పాలకులు, అధికారులు స్పందించడం లేదు. కేవలం ఈ ప్రాంత రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలే అడ్డంకిగా మారాయనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ స్పందించి ఓవర్ బ్రిడ్జి మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇందుకు స్థానిక నాయకులు రాజకీయాలను పక్కనబెట్టి ఏకతాటిపై కృషి చేయాలని కోరుతున్నారు.

## అడ్డగోలు పార్కింగ్‌తో పొంచి ఉన్న ముప్పు

నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

- ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?
- భయాందోళనలో ప్రయాణికులు

3





# అమ్మో.. వెంకటాపూర్ రైల్వే గేట్!




వందేళ్లకు పూర్వం నిర్మించిన రైల్వేలైన్

- ఆమడ దూరంలో అభివృద్ధి
- నిత్యం 40కి పైగా రైళ్ల రాకపోకలు
- గంటకు రెండు చొప్పున రైళ్ల రాకపోకలు
- రైలు వచ్చిన ప్రతిసారి 15 నిమిషాల పాటు గేటు పడడం
- గజ్వేల్ టు సంగారెడ్డి 161 హైవే రోడ్డుకు అడ్డంగా రైల్వే గేట్
- నరకప్రాయంగా మారిన ప్రయాణం



**తూప్రాన్, ఏప్రిల్ 4(సిరిన్యూస్):** అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తూప్రాన్ పట్టణ అభివృద్ధి నెలకొంది. వందేళ్ళకు పూర్వం నిర్మించిన రైల్వేలైన్‌కు ఏర్పాటు చేసిన రైల్వే గేటును పునరుద్దరించి ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వేడుకుంటున్నా పాలకులు, అధికారులు స్పందించడం లేదు. కేవలం ఈ ప్రాంత రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలే అడ్డంకిగా మారాయనే విమర్శలున్నాయి. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వెంకటాపూర్ శివారులో గల రైల్వే గేట్ రోజుకు 40కి పైగా రైళ్ల రాకపోకలు జరుగుతాయి. ప్యాసింజర్ రైళ్లు 20కి పైన, గూడ్స్ రైళ్లు 20 వరకు సికింద్రాబాద్ టు మన్మాడ్ - నాందేడ్ - బొంబాయి - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణం జరుగుతుంటాయి. ఇవి తిరిగే సమయంలో గేటు వేయడం ద్వారా 161 హైవేగా పేరు ఉన్న గజ్వేల్ టు సంగారెడ్డి-బొంబాయి లింక్ రోడ్ ఉండడంతో భారీ వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారుతున్నాయి. చుట్టుపక్కల ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 నిమిషాల పాటు గేట్ పడడంతో గంటకు రెండు రైళ్లు తిరగడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు మునుపు ఒకటే లైన్ ఉండడం ద్వారా10 నుండి 15 నిమిషాలు మాత్రమే సమయం పట్టేది. ఇప్పుడు రెండో లైను రావడం ద్వారా మరీ కష్టంగా మారే అవకాశం ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రయాణికులు, గ్రామాల ప్రజలు కోరుతున్నారు. స్కూల్ బస్సులకు గజ్వేల్ నుండి నర్సాపూర్ సంగారెడ్డి వెళ్లే ప్రభుత్వ ఉద్యోగస్తులకు, ప్రైవేటు కంపెనీ కార్మికులకు, అన్ని శాఖల అధికారులకు ఉదయం, సాయంత్రం అత్యవసర పనుల మీద వెళ్లే వారికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొంటుంది. ప్రతిరోజు అటువైపు, ఇటువైపు కిలోమీటర్ మేర ట్రాఫిక్ ఆగడంతో ఎదురెదురుగా వాహనాలు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఈ సమస్య తీరాలంటే స్థానిక నాయకులు, అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జిని నిర్మించే మరమ్మతులు జరిగేలా చూడాలని కోరుతున్నారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితేనే ఈ రాకపోకల ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని చెబుతున్నారు. గతంలో చేగుంట, తూప్రాన్ కు ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపగా చేగుంటలో నిర్మాణం పనులు పూర్తవుతున్నా..తూప్రాన్‌లో అతీగతి లేకుండా పోయింది. కేవలం ఇక్కడి రాజకీయ నాయకుల అసమర్థత వల్లే ఈ సమస్య ఏర్పడిందంటున్నారు. వారి స్వార్థ రాజకీయాలకు ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. నాయకుల గ్రూపు రాజకీయాలతో వెంకటాపూర్ రైల్వేగేటుకు ఓవర్ బ్రిడ్జి రాకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ స్పందించి ఓవర్ బ్రిడ్జి మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇందుకు స్థానిక నాయకులు రాజకీయాలను పక్కనబెట్టి ఏకతాటిపై కృషి చేయాలని కోరుతున్నారు.

# సమస్య పరిష్కారానికి చురుకైన చర్యలు




- సీసీ రోడ్డుపై ఎత్తైన మ్యాన్‌హోల్ తొలగింపు
- వాహనదారులకు తొలగిన ఇబ్బందులు

**గుమ్మడిదల, ఏప్రిల్ 4 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలో సీసీ రోడ్డుపై ఎత్తుగా ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఇటీవల సిరి న్యూస్ దినపత్రికలో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ తో పాటు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు. రోడ్డుకు మించి ఎత్తుగా ఉన్న మ్యాన్‌హోల్ వల్ల వాహనాలు దెబ్బతినడం, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారింది. సిరి న్యూస్‌లో వచ్చిన కథనాన్ని పరిగణలోకి తీసుకున్న అధికారులు స్థలాన్ని పరిశీలించి, ఎత్తుగా ఉన్న మ్యాన్‌హోల్‌ను తొలగించి, రోడ్డుతో సమానంగా సరిచేశారు. దీంతో వాహనదారులకు ఏర్పడిన ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ చర్యతో కాలనీ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను త్వరితగతిన పరిష్కరించిన మున్సిపల్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా నడిపిస్తున్న సిరి న్యూస్‌కు కూడా వారు అభినందనలు తెలియజేశారు.




# అడ్డగోలు పార్కింగ్‌తో పొంచి ఉన్న ముప్పు



## నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

- ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?
- భయాందోళనలో ప్రయాణికులు

**గుమ్మడిదల, ఏప్రిల్ 4 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి 765డి వద్ద టోల్‌గేట్ సమీపంలో భారీ వాహనాల అక్రమ పార్కింగ్ రోజురోజుకూ పెరుగుతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా లారీలు, భారీ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా ఇష్టారాజ్యంగా నిలిపివేయడం వల్ల రహదారి సన్నగా మారి ప్రమాదాలకు దారి తీస్తోంది. ఈ సమస్యపై సంబంధిత శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### నో పార్కింగ్ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ఎందుకు?

టోల్ గేట్ వద్ద భారీ వాహనాలు రోడ్లకు ఇరువైపులా నిలపడం మూలాన ప్రమాదాలు ఎదురవుతున్న విషయాన్ని అధికారులకు తెలిసిన నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. ప్రయాణికులు ఇంత ఇబ్బందులను ఎదుర్కొంటున్న టోల్‌గేట్ వద్ద ఎక్కడా పార్కింగ్ నిషేధం బోర్డులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. కేవలం అప్పుడప్పుడూ ఫైన్లు విధించడం తప్ప, శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఫైన్లు వేయడం మాత్రమేనా? లేక అక్రమంగా వాహనాలు నిలిపే వారిపై కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలు ఏమైనా ఉన్నాయా అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వాహనాలు పార్కింగ్ చేస్తుండగా, అధికారులు మాత్రం చూస్తూ ఉండిపోతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ప్రమాదం జరిగితేనే గుర్తుకు వస్తుందా!

ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకంగా టోల్‌గేట్ తర్వాత ఉన్న యూటర్న్ ప్రాంతంలో భారీ వాహనాలు నిలిపివేయడం వల్ల ఎదురు వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఇనుప సామగ్రి లోడ్ చేసిన వాహనాలు నిలిపివేయడం వల్ల ప్రమాదం జరిగినట్లయితే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక కొందరు వాహనదారులు అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోకపోవడానికి కారణమేంటి లేక అధికారుల నిర్లక్ష్యమా అంటూ తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి టోల్‌గేట్ పరిసరాల్లో అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే నిషేధ బోర్డులు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని వాహనదారులు స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## పారిశ్రామిక ప్రాంతాలకు తరలింపు ?

జిన్నారం మండలంలో సుమారు 400 వరకు పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ నీటి వినియోగం చాలా ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకొని అక్రమార్కులు నీటి దందాకు తెరలేపారు. ట్యాంకర్లలో నీటిని నింపుకొని పరిశ్రమలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందిస్తూ అందినకాడికి అక్రమార్కుల నుండి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక దశలో రైతులకు ఆశలు చూపి వారి బోర్ల నుండి నీటిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే పంథా కొనసాగితే వేసవిలో భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటిపోయి తీవ్ర నీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు.


### తెల్లాపూర్‌లో ట్యాంకర్ల ద్వారా విచ్చలవిడిగా తరలింపు

# అక్రమంగా నీటి దందా!


- భూగర్భ జలాలపై ముప్పు
- రాత్రింబవళ్లు సాగుతున్న సరఫరా
- పరిశ్రమలకు సైతం పంపిణీ
- అధికారుల మౌనంపై విమర్శలు

**అక్రమ నీటి దందా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ తెల్లాపూర్ ప్రాంతంలో వేల లీటర్ల ట్యాంకులలో నీటిని నింపి లారీల ద్వారా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో నివాసాలలో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న బస్తీలలో చిన్న చిన్న ట్యాంకర్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నీటి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో స్థానికులు వీరు నిర్వహిస్తున్న దందాపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగేవారు..చర్యలు తీసుకునేవారు లేకపోవడంతో అక్రమ వ్యాపారుల నీటి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.**

**రామచంద్రపురం, ఏప్రిల్ 4 (సిరి న్యూస్):** తెల్లాపూర్ ప్రాంతంలో అక్రమంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మై ఫెయిర్ రోడ్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే భూగర్భ జలాలను తీసి ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రింబవళ్లు భారీ సంఖ్యలో వాటర్ ట్యాంకర్లు రాకపోకలు జరుపుతూ భూగర్భ జలాలను విచక్షణారహితంగా వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల భూగర్భ జలాల మట్టం వేగంగా పడిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సరఫరా చేస్తున్న నీటి నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంటున్నారు. భారీ ట్యాంకర్ల రాకపోకలతో రహదారులు దెబ్బతింటుండటమే కాకుండా ప్రమాదాలకు కూడా ఆస్కారం ఏర్పడుతోందని స్థానికులు అంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అక్రమంగా సాగుతున్న వాటర్ ట్యాంకర్ల దందాపై తక్షణమే చర్యలు తీసుకుని భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో తీవ్ర నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.









# ముమ్మాటికీ గూండా సీఎం చేయించిన దాడే

- కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ
- పోలీసు యంత్రాంగం ప్రైవేట్ సైన్యంలా మారింది
- మేం తలుచుకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం
- లక్షలాది సైన్యం మాకుంది.. బీఆర్ఎస్ అణచివేతలకు అదరదు
- కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి..
- మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్ ఫైర్

**సిరి న్యూస్, నర్సాపూర్:** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాంగ్రెస్ కార్యకర్తలు సాగించిన ఈ దాడిని మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత చంద్రాగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం స్వయంగా చేయించిన దాడిగా ఆయన అభివర్ణించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి తప్పి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆయన ఘాటుగా మండిపడ్డారు. ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా అని చంద్రాగౌడ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయిందని, దాడులను ఎందుకు అడ్డుకోవడం లేదని ఆయన నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ రాష్ట్రంలో గూండా రాజ్యాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు పాల్పడినా బీఆర్ఎస్ పార్టీ అదరదని, బెదరదని చంద్రాగౌడ్ స్పష్టం చేశారు. తమ పార్టీ లక్షలాది మంది కార్యకర్తల సైన్యం ఉన్న పార్టీ అని ఆయన గుర్తు చేశారు. "మేము కనుక తలుచుకుంటే గ్రామాల్లో గ్రామ సభలు జరగనివ్వమని, కాంగ్రెస్ నేతలను ఎవరినీ గ్రామాల్లో తిరగనివ్వమని" ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అధికార పార్టీ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ

- శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం
- కాంగ్రెస్ పార్టీ దౌర్జన్య రాజకీయాలకు నిదర్శనం
- ఫర్నిచర్‌ను ధ్వంసం.. కార్యాలయ సిబ్బందికి బెదిరింపులు
- రాజకీయ కక్షసాధింపుతో ఇలాంటి ఘటనలు
- ప్రతిపక్ష నాయకుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బాధ్యులను అరెస్ట్ చేయాలి
- పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం , ఏప్రిల్ 4, ( సిరి న్యూస్ ):** కే. చంద్రశేఖర్ రావు గారి గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ గారి క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడి కార్యాలయంపై దాడి జరగడం కాంగ్రెస్ పార్టీ దౌర్జన్య రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కు కొద్ది దూరంలోనే ఈ ఘటన జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోందని తెలిపారు. పట్టపగలు క్యాంపు కార్యాలయంలోకి చొరబడి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం, కార్యాలయ సిబ్బందిని బెదిరించడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షసాధింపుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టం, శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించిన ఆదర్శ్ రెడ్డి, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

